

విద్యుత్ సమస్యలపై అధికారులను సంప్రదించాలి

గణేశ్‌నగర్, జూన్ 6: ఎన్‌పీడీసీఎల్, కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తితే సంబంధిత సెక్షన్ కార్యాలయాలకు చెందిన ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కరీంనగర్ టౌన్ డివిజన్ ఇంజనీర్ జె రాజం ఓ ప్రకటనలో సూచించారు. సెక్షన్ల వారీగా ఫ్యూజ్ ఆఫ్ కాల్, సంబంధిత సెక్షన్ ఏఈల ఫోన్ నంబర్లను ప్రజలకు తెలుపుతున్నట్లు చెప్పారు. కరీంనగర్ డివిజన్‌లో వినియోగదారులు ఈ ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని, విద్యుత్ అంతరాయాలు కలిగినా, సమస్యలున్నా ఈ నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

కరీంనగర్ డివిజన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ మొబైల్ నంబర్లు

కరీంనగర్ టౌన్ -1 9440811432,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075188
కరీంనగర్ టౌన్-2 ఏఈ నం: 9440811433,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 7036117117
కరీంనగర్ టౌన్-3 ఏఈ నం: 9440811434,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8333994414
కరీంనగర్ టౌన్-4, ఏఈ నం: 9440811435,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075190
కరీంనగర్ టౌన్-5 ఏఈ నం: 9491058663,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075187
కరీంనగర్ టౌన్-6 ఏఈ నం: 8333923900,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8331013634
కరీంనగర్ టౌన్-7 ఏఈ నం: 8333923901,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 99122225700
కరీంనగర్ టౌన్-8 ఏఈ నం: 7901624873,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491011885
కరీంనగర్ టౌన్-9 ఏఈ నం: 7901628354,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491074625
తీగలగుట్టపల్లి ఏఈ నం: 9440811436,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075193
ఆసిఫ్‌నగర్ ఏఈ నం: 9440811437, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075192
ముగ్దుంపూర్ ఏఈ నం: 9491058664,
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075191
కొత్తపల్లి ఏఈ నం: 7901678212, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 8977428373
బొమ్మకల్ ఏఈ నం: 7901624872, ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9491075194

నేడు నగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నగరంలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటులో భాగంగా శుక్రవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ 2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ స్టేడియం నుంచి గౌతమి నగర్ వరకు, అభయాంజనేయ స్వామి టెంపుల్ ఏరియా, కాకతీయ స్కూల్ ఏరియా, బృందావన్ ఫంక్షన్ హాల్ బ్యాక్ సైడ్ ఏరియా, గంగపుత్ర వీధి, బ్రాహ్మణ వీధి, న్యూ శ్రీనగర్ కాలనీ ఏరియా, గౌతమినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు ఈ విషయం గమనించి సహకరించాలని కోరారు.

నర్సరీ యజమానులు లైసెన్స్ తీసుకోవాలి


నర్సరీ యజమానికి సూచనలు చేస్తున్న అధికారులు

తిమ్మాపూర్, జూన్ 6: నర్సరీ చట్టం ప్రకారం ప్రతి కూరగాయల నర్సరీ యాజమాని లైసెన్స్ తీసుకోవాలని మానకొండూర్ నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి కందుకూరి స్వాతి తెలిపారు. గురువారం మండలంలోని కూరగాయాల నర్సరీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నాలుగు రోజుల్లో నర్సరీ నిర్వహకులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించారు. కూరగాయల నర్సరీల నుంచి నారును కొనుగోలు చేసే రైతులకు బిల్లును తప్పని సరిగా ఇవ్వాలన్నారు. లైసెన్స్ లేకుండా నర్సరీని నిర్వహిస్తే వారికి 50వేల రూపాయల జరిమానాతోపాటు ఒక సంవత్సరం జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చ రించారు. కార్యక్రమంలో ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, మండల వ్యవసాయధికారి సురేందర్ పాల్గొన్నారు.



పాఠశాలల బలోపేతానికి 'బడిబాట'

- విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం
- పెద్ద ఎత్తున ర్యాలీలు, సమావేశాలు

కరీంనగర్ టౌన్, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా చర్యలు తీసుకొని పేద, మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించింది. దీంతో పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు 'బడిబాట' పట్టారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

బీఆర్ఎస్ ప్రభుత్వం 'మన ఊరు..మన బడి..మన బస్తీ' పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూడేళ్లలో కార్పొరేట్ హంగులతో తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టింది. గత ఏడాది జిల్లాలో 234 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి మిగిలిన అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులను అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం అందజేస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్‌ను ఉచితంగా అందిస్తోంది.

రాష్ట్ర వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని గురువారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు నిర్వహించి బడీడు పిల్లలను, బడిమానేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. బడిబాట కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీతోపాటు, జిల్లా, మండల విద్యాధికారులు, హెడ్మాస్టర్లు, యువజన సంఘాలు, ప్రజాప్రతి నిధులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించింది. కలెక్టర్ నేతృత్వంలో డీఈవోలు, ఎంఈవోలు ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో బడిబాటకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించడంతో ఇటీవల కలెక్టర్ పమేలాసత్పతి విశిధ శాఖ అధికారులతో బడిబాట కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దశాదిశ నిర్దేశం చేశారు. దీంతో గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఈవోలు, హెచ్ఎంలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, యువజన సంఘాల కమిటీలతో సమావేశాలు నిర్వహించుకొని, గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ర్యాలీలు నిర్వహించారు. విద్యాశాఖ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.


బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, కార్పొరేటర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

● 'బడిబాట' షెడ్యూల్:

- 6న పాఠశాల స్థాయి సమావేశాలు విలేజ్ ఆర్గనైజర్లు, మహిళా సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీలు, ఉపాధ్యాయులతో నిర్వహించాలి. అందరితో ప్రతిజ్ఞ చేయించాలి.
- 7న గ్రామాలను సందర్శించి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్‌డేట్ చేయాలి.
- 8 నుంచి 10వ తేదీ వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించి బడిబయట పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలల్లో చేర్పించాలి.
- 11న గ్రామసభలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట విషయాలను చర్చించాలి.
- 12న పాఠశాల పునః ప్రారంభం రోజు విద్యార్థులకు స్వాగతం పలకాలి.
- 13న ఎఫ్ఎల్ఎన్ యాక్టివిటీస్ డే నిర్వహించాలి.
- 14న ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం, ఉన్నతపాఠశాలలో బాల సభ నిర్వహించాలి.
- 15న గర్ల్ చైల్డ్ డే నిర్వహించాలి.
- 18న డిజిటల్ క్లాస్ రూమ్ డే నిర్వహించాలి.
- 19న స్పోర్ట్స్ డేతో పాట బడిబాట ముగింపు కార్యక్రమాలు నిర్వహించాలి.

● సప్తగిరి కాలనీ పాఠశాలలో..

జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, లయన్స్‌క్లబ్, వాకర్స్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో డివిజన్‌లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బడీడు, బడిమానేసిన పిల్లందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, విద్యతోనే పిల్లలకు భవిష్యత్ ఉంటుందని ప్రజలకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నామని, ఆధునిక విద్యావసరాలకు అనుగుణంగా అత్యుత్తమమైన టెక్నాలజీతో విద్యాబోధన చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, గాజుల రవీందర్, తూముల తిరుపతి, ప్రసాద్, శ్రీనివాస్, స్వామి, సత్యనారా యణ రావు, రామారావు,అన్నపూర్ణ, ఉమా మల్లీశ్వరీ, గీత, పద్మజ, అపోలినా, షబానా, భారతి, ప్రమీల, శంకరయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోటేశ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలో అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు



కరీంనగర్ కల్చరల్, జూన్ 6: బాలభవన్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకను కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. వేడుకలను బాలభవన్ సూపరెండెంట్ కట్ట మంజులాదేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ యేడు 750 మంది విద్యార్థులు 12 అంశాల్లో శిక్షణ పొందారన్నారు. బాలభవన్‌కు చెందిన ఆరుగురితో పాటు సమ్మర్ క్యాంప్ కోసం మరో నలుగురిని రప్పించి ఆయా అంశాల్లో శిక్షణ ఇప్పించామని తెలిపారు. కలెక్టర్‌తోపాటు జిల్లా విద్యాశాఖ తమను ప్రోత్సహించిందన్నారు. రాబోయే కాలంలో మరింత క్రియాశీలకంగా పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలతోపాటు వారు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు, పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కవి అన్నవరం దేవేందర్, జన జానపద వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గుండ్ర కృపాదానం, బాలభవన్ సిబ్బంది కె శ్రీధర్, సంగెం రాధాకృష్ణ, కృష్ణకుమార్, సూర్యశ్రీ, నీల, కె అనూప్, మల్లిక, రాధిక, సుహాసిని పాల్గొన్నారు.







శాస్త్రీయ, కూచిపూడి నృత్యాలు, యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ముగిసిన తైక్వాండో శిక్షణ శిబిరం



కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 6: జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించిన తైక్వాండో ఉచిత వేసవి శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ముగింపు సమావేశంలో శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశాంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దాసరి అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ శిబిరంలో పాల్గొని ఫిట్‌నెస్‌ను పెంపొందించుకున్నారన్నారు. తైక్వాం డాతో శారీరక ధృడత్వం, ఆత్మరక్షణం, మానసిక ఉల్లాసం పెంపొందు తాయన్నారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి బాపు, కోచ్ సంపత్, గిద్దపెర మాండ్ల గుడి మాజీ చైర్మన్ కలర్ సత్తన్న, సుంకరి శంకర్, నర సింహారావు, అశోక్, రాజన్న, కొము రయ్య యాదవ్, వెంకన్న, విజయ్ సారంగపాణి పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ జవాబు పత్రాల మూల్యాంకనం


కరీంనగర్ టౌన్, జూన్ 6: ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్ల మెంటరీ జవాబు పత్రాల మూల్యాంకనం శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, మూల్యాంకన కేంద్రం క్యాంపు ఆఫీసర్ జి జగన్మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల లకు చెందిన విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి రెండో విడత మూల్యాంకనం జరుగుతుందని, స్పాట్ వాల్యుయేషన్ నియా మక ఉత్తర్వులు వచ్చిన అధ్యాపకులను కచ్చితంగా రిలీవ్ చేసి స్పాట్‌కు హాజరయ్యే చూడాలని ప్రిన్సిపాల్స్, యాజ మాన్యాలకు సూచించారు.

వంతెన నిర్మించేదెప్పుడు?

- పది నెలల క్రితం శంకస్థాపన
- వర్షాలు కురిస్తే తీవ్ర ఇబ్బందులు

గంగాధర, జూన్ 6: రెండు మండలాలను కలిపే లక్ష్మీదేవిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి వదిలేశారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి వద్ద ఉన్న పురాతన బ్రిడ్జి ప్రతి యేటా నారాయణపూర్ రిజర్వాయర్ మత్తడి పోయడంతో వదర ఉధృతికి కొట్టుకుపోతుంది. వరదలు తగ్గిన సమయంలో మట్టి పోసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. గత ఏడాది కొడిమ్యాల నుంచి భారీ వరదలకు బ్రిడ్జి ఇరువైపులా కొట్టుకుపోయింది. వారం రోజులు గంగాధర, పెగడపెల్లి మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లక్ష్మీదేవిపల్లి, చర్లపల్లి, బూరుగుపల్లి, ర్యాలపల్లి గ్రామాలను, మండలానికి సంబంధాలు నిలిచిపోయాయి. ప్రజలు నిత్యావసర వస్తులు, కూరగాయలు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడ్డారు.

● **శంకుస్థానకే పరిమితం:-** గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ వస్తుందని అధికారులు హడావుడిగా అప్పటి ఎమ్మెల్యేతో గత ఉడాది ఆగస్టు 8న శంకుస్థాపన చేయించారు. పది నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేదు. వర్షాకాలం వచ్చింది. వర్షాలు కురిస్తే ప్రస్తుతం ఉన్న వంతెన ఎప్పటిలాగే దెబ్బతింటుంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడతారు. లక్ష్మీదేవిపల్లి బ్రిడ్జి మీద నుంచి వరద నీరు వస్తే నాగిరెడ్డిపూర్ కల్వర్టు కోతకు గురవుతుంది. అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకుని బ్రిడ్జి పనులు ప్రారంభించాలని గంగాధర, పెగడపల్లి మండలాల ప్రజలు కోరుతున్నారు.


తెగిపోయిన లక్ష్మీదేవిపల్లి బ్రిడ్జి (ఫైల్)

కల్వర్టుకు ఏమైతే మనకేంటి..?


శాయంపేట-నాగంపేట గ్రామాల మధ్య తవ్విన భారీ గుంత

జమ్మికుంట రూరల్, జూన్ 6: ఆ కల్వర్టు అసలే శిథిలావస్థలో ఉంది. పైకి బాగానే ఉన్నా కింది నుంచి చూస్తే కుంగినట్లు ఉంటుంది. కొందరు అక్ర మార్కులు ఆ కల్వర్టు పక్కనే భారీ గుంత తీసి మట్టిని తరలించారు. వివరాలిలా ఉన్నాయి.. జమ్మి కుంట మండలం శాయంపేట- నాగంపేట గ్రామాల మధ్య కల్వర్టు ప్రమాదకరం గా మారింది. గుర్తు తెలియని వ్యక్తులు కల్వర్టు పక్కనే భారీ గుంత తవ్వి మట్టిని తీసుకెళ్లారు. దీంతో కల్వర్టుకు పట్టు లేకుండా పోయింది. భారీ వర్షాలు కురిస్తే కల్వర్టు కింద ఉన్న మట్టి కోతకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అలా జరిగితే కల్వర్టు కూలిపోయే ప్రమాదం ఉంది. అనేక గ్రామాలను కలిపే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న ఈ కల్వర్టుపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగి స్తుంటాయి. ఇంత జరుగుతున్నా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించక పోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

కరీంనగర్ క్రైం, జూన్ 6: కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచి, రూరల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి గురువారం 60 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు మూడు విభాగాలకు చెందిన పోలీసుల బృందం కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్ క్రాస్ రోడ్‌లోని దుర్శేడ్ గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం కోయ వారిపాలెం గ్రామానికి చెందిన (ప్రస్తుతం మంచి ర్యాల జిల్లా బీమారం గ్రామంలో నివాసం ఉంటున్న) చందు నాగేశ్వరరావు అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా 60 కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభించాయి. వీటి విలువ లక్షా 20 వేల రూపాయల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశామని రూరల్ సీఐ ప్రదీప్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీల్లో స్పెషల్ బ్రాంచ్ సీఐ సృజన్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, కరీంనగర్ రూరల్ ఎస్ఐ శేఖర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిమ్మాపూర్, జూన్6: మండలంలోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రేణికుంట గ్రామం వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒకరి అదృశ్యం

మానకొండూర్, జూన్ 6: మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన యాళ్ళ శ్యాంసుందర్‌రెడ్డి ((44) అనే కారు డ్రైవర్ అదృశ్యం అయినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. ముంజంపల్లికి చెందిన శ్యాంసుందర్‌రెడ్డి కారు డ్రైవర్‌గా పని చేస్తు ఆన్‌లైన్ ఆటలు ఆడుతుండేవాడని, దీంతో భార్య జమున మందలించిందని తెలిపారు. దీంతో ఈ నెల 1నుంచి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. అప్పటి నుంచి భర్త ఆచూకీ లేదని గురువారం భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

- రూ. 6లక్షల నగదు, మూడు వాహనాలు స్వాధీనం

మెట్‌పల్లి, జూన్, 6 : మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్ గ్రామాల్లో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న దొంగను అరెస్టు చేసి, రూ. 6లక్షల నగదు, మూడు వాహనా లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. గురువారం మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నవీన్, ఎస్సై చిరంజీవిలతో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆటో నడపడం ద్వారా వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు, మద్యానికి, జల్సాలకు సరిపోక సులువుగా డబ్బు సంపాదించాలని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇందులో భాగంగా మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల పరిధిలోని గ్రామాల్లో గత కొంత కాలం నుంచి హ్యాండిల్ లాక్ వేయని ద్విచక్ర వాహనాలను దొంగతనానికి పాల్పడుతు న్నాడు. దొంగి లించిన వాహనాలను నిజామాబాద్, ఆర్మూర్, పెర్కిట్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, గంగాధర పరిధి లోని గ్రామాల్లోని వారికి తక్కువ ధరకు విక్రయించేవాడు. వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతున్నాడు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో మెట్‌పల్లి సీఐ, ఎస్సైలు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పాడి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం మెట్‌పల్లి పాతబస్టాండ్ సమీపంలో ఎస్సై తన సిబ్బంతో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో షేక్ ఇస్మాయిల్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా వాహనాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు దొంగిలించిన వాహనాలను స్క్రాప్‌గా చేసి విక్రయించగా వచ్చిన రూ.6ల క్షల నగదు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దొంగ వాహనాలను కొనుగోలు చేసిన 16మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దొంగను పట్టుకున్న సీఐ నవీన్, ఎస్సై చిరంజీవి, ఏఎస్సై బేగ్, అంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ అశోక్, సిబ్బంది కిరణ్, సంతోష్‌ను డీఎస్పీ అభినందించారు.



మాట్లాడుతున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

మల్లాపూర్, జూన్ 6: మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన అలకుంట ప్రవీణ్(19) అనే యువకుడు జీవితంపై విరక్తి చెంది గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన అలకుంట ప్రవీణ్ ఆరు నెలల క్రింతం గల్ఫ్ దేశం దుబాయికి వెళ్లి తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి పనిలేక డబ్బులు లేక చేసిన అప్పులు తీర్చలేక తాగుడుకు బానిసయ్యాడు. దీంతో జీవితంపై విరక్తితో బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

జగిత్యాల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్‌లో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రె డ్డితో పాటు జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు పీఆర్‌టీయూ నాయకులు కలిశారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు చెల్లించాలని, జీవో 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల ని కోరారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్లా శ్రీధర్, నాయకులు రాజు జాదవ్ పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ క్రిష్ణ

సుల్తానాబాద్, జూన్ 6: రెండు తెలుగు రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు పెద్దపల్లి ఏసీపీ గజ్జి క్రిష్ణ గురువారం అరెస్టు వివరాలను సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం కోటేశ్వర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లా కర్లపాడెం మండల కేంద్రానికి చెందిన ఖాజా, ఖమ్మంకు చెందిన వాసు ముగ్గురు కలిసి కొంత కాలంగా దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ వ్యక్తులుగా మారారన్నారు. కోటేశ్వర్ గతంలో జైలుకు వెళ్లిన సందర్భంలో అక్కడ మిగతా ఇద్దరు కలిసి జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మళ్లీ దొంగతనాలకు పాల్పడే వారని వివరించారు. తెలంగాణలోని ఓ గ్రామంలో దొంగతనం చేసి వెంటనే ఆంధ్ర ప్రదేశ్‌లో కానీ ఇతర జిల్లాల్లో గానీ తలదాచుకుంటారని, ఏపీలో ఒక చోరికి పాల్పడి ఆ వెంటనే జిల్లాలను మారుస్తారని, అవసరమైతే రాష్ట్రాలను కూడా మారుస్తారన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని ఖమ్మంతో పాటు మంచిర్యాల జిల్లా, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల తదితర జిల్లాల్లో అనేక చోరీలకు పాల్పడ్డారని, తాజాగా సుల్తానాబాద్ సర్కిల్ పరిధి పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వైన్‌షాపులో దొంగతనానికి పాల్పడ్డారన్నారు. దాంతో పెద్దపల్లి పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి ఈ దొంగల ఆచూకీ కోసం ప్రయత్నాలు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని సీసీఎస్ పోలీస్‌స్టేషన్ల నుంచి వివరాలు సేకరించగా వీరు పాత నేరస్తులుగా తేలిందని, ఆ కోణంలో వారి కోసం వేట కొనసాగించగా ముగ్గురు దొంగలను పట్టుకున్నామని తెలిపారు. వారి నుంచి లక్షా డెబ్బై వేల నగదు, తొమ్మిదిన్నర లక్షల విలువ చేసే పదమూడు తులాల ఆరు గ్రాముల బంగారం, బైక్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ధర్మపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ పల్సర్ బైక్‌ను వీరు చోరీ చేశారన్నారు. దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వశ్రీరాంపూర్, పొత్కపల్లి, జూలపల్లి ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది తిరుపతి, రత్నాకర్, సుధాకర్, రమేష్, రాజు తదితరులను అభినందిస్తూ వారికి నగదు రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఎస్‌ఐ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ క్రిష్ణ

సౌదీలో వేంపల్లి వాసి ఆత్మహత్య

మల్లాపూర్, జూన్, 6: ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టిన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన కందెల వెంకటి(41) అనే వలస కార్మికుడు అప్పుల బాధతో సౌదీ అరేబియాలోని తన గదిలో గురువారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వేంపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కందెల వెంకటి చిన్నతనంలో తండ్రి రాజన్న మృతిచెందగా రేకుల షేడ్‌లో ఉంటూ తల్లి గంగరాజు కొద్ది పాటి భూమిలో వ్యవసాయం చేసు కుంటూ పిల్లలను పెంచి పెద్ద చేసింది. కుటుంబ పోషణ భారంగా మారడంతో పెద్దకుమారుడైన వెంకటి అప్పు చేసి ఇరువై ఏళ్ల నుంచి పలు గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తున్నాడు. కొంత కాలం క్రితం పెళ్లి చేసుకోగా ఒక కూతురు, కుమారడు ఉన్నారు. చేసిన అప్పులు తీర్చడానికి సౌదీ అరేబియాలోని ఓ షేక్ వద్ద గొర్లు మేపేందుకు జీతం కుదుర్చుకున్నాడు. వచ్చిన జీతం కుటుంబ పోషణకు, ఖర్చులకు సరిపోతుండడంతో చేసిన అప్పులు తీర్చలేననే బెంగతో కుమిలిపోతుండే వాడని బంధువులు, స్నేహితులు తెలిపారు. గురువారం పనులు ముగించుకుని తన రూమ్‌కు వచ్చిన తర్వాత ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంకటి మృతి చెందినట్లు స్నేహితులు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతి వార్త విన్న కుటుంబీకులు తీవ్రంగా విలపించారు. వెంకటి మృతదేహాన్ని త్వరగా తెప్పించాలని, నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వెంకటి(ఫైల్)

ట్రాక్టర్ ఢీకొని బాలుడి మృతి

ధర్మారం, జూన్ 6: మండలంలోని దొంగతుర్తి గ్రామంలో గురువారం ట్రాక్టర్ ప్రమాదంలో ఓ బాలుడు మృతిచెందాడు. గురువారం ఉదయం మ్యాన ప్రభాకర్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌ను వెనుకకు నడపడం వలన అతడి మనవడు మ్యాన వేదన్ష్(4) తీవ్ర గాయాలై మృతిచెందాడని ఎస్సై సత్యనారాయణ తెలిపారు. బాలుడి తండ్రి మ్యాన ఓంకార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

సైదాపూర్, జూన్ 6: సైదాపూర్ మండలంలోని లస్మన్నపల్లి గ్రామానికి చెందిన మొలుగూరి పోచయ్య అనే రైతుకు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచయ్య నారు మడికి నీరు పెట్టేందుకు తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. బావి వద్దకు కరంటు సరఫరా రాకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా షాక్‌కు గురై గాయపడ్డాడు. సమాచారం మేరకు కుటుంబసభ్యులు పోచయ్యను వెంటనే ఆస్పత్రికి తరలించారు.

వేగంగా సుందిళ్ల బ్యారేజీ మరమ్మతు పనులు

▸▸ నేడు పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మంథని/మంథనిరూరల్, జూన్ 6: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని సుందిళ్ల బ్యారేజీ రిపేర్ పనులు వారం రోజులుగా వేగంగా కొనసాగుతున్నాయి. మండలంలోని సిరిపురం సమీపంలోని గోదావరినదిపై నిర్మించిన సుందిళ్ల బ్యారేజీ రిపేర్ పనులను పరిశీలించడానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో వస్తున్నారు. బ్యారేజీ వద్ద జరుగుతున్న రిపేర్ పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించిన అధికారులతో ఆరా తీయనున్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లాలోని అన్నారం, మేడగడ్డ బ్యారేజీలను సందర్శించడానికి వెళ్లనున్నారు. సుందిళ్ళ బ్యారేజీలో ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు బ్యారేజీ ఎగువ, దిగువన సీసీ బ్లాక్‌ల రిపేర్ పనులను నవయుగ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. బ్యారేజీ దిగువ ప్రాంతంలో సీసీ బ్లాక్‌లను రిపేర్‌తో సరిచేస్తున్నారు. ఎగువ ప్రాంతంలో 3, 4, 5 బ్లాక్స్‌లో సీసీ గ్రేడింగ్ పనులను చేపట్టడానికి అందులో ఉన్న నీటిని తీసివేయటానికి కావాల్సిన పనులను నిర్వహిస్తున్నారు. 2022లో వచ్చిన భారీ వరదల కారణంగా బ్యారేజీ ఎగువ ప్రాంతంలో కట్టకు ఒక వైపు గండి పడటంతో దాన్ని పూర్తిస్థాయిలో పూడ్చివేస్తున్నారు. ఈ పనులను మరో 20 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు వెల్లడిస్తున్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సుందిళ్ల బ్యారేజీ సమీపంలో హెలీప్యాడ్, ఇతర ఏర్పాట్లను అధికారులు చేశారు.



బ్యారేజీ దిగువ ప్రాంతంలో చేపడుతున్న సీసీ బ్లాక్ రిపేర్ పనులు

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

తిమ్మాపూర్, జూన్ 6: మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో ఓ వ్యక్తి ఆటోలో అనుమానా స్పదంగా మృతి చెంది ఉన్నాడు. స్థానికులు, ఎల్ఎండీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గునుకుల వెంకటరమణ(66)అనే వ్యక్తి సింగరేణిలో పదవి విరమణ పొందిన అనంతరం కుటుంబం తో కలిసి మండలంలోని మహాత్మానగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా బుధవారం రాత్రి ఎల్ఎండీ కాలనీలో గల గెస్ట్ హౌస్ సమీపంలో అతడు ఆటోలో పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంకటరమణ కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని పరిశీలించగా మృతి చెంది ఉన్నాడు. తన భర్త మద్యం తాగి డీహైడ్రైషన్‌తో మరణించాడా, వేరే కారణలతో మృతి చెందాడా అని అనుమానం ఉందని వెంకటరమణ భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చేరాలు తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

సిరిసిల్ల రూరల్, జూన్ 6: చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఏడాది జైలు శిక్షతో పాటు100 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కావేటి సృజన గురువారం తీర్పునిచ్చినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్ధార్‌నగర్‌కు చెందిన బొట్ల వెంకటస్వామి అనే వ్యక్తికి రగుడు శివారులో ఉన్న భూమి చుట్టూ ప్రహరీ నిర్మించి దానికి గేటును అమర్చారన్నారు. ఆ గేటును 3-8-2023 రోజున దొంగతనం చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి దొంగతనం చేసిన పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన గూడూరి కిరణ్‌కుమార్, మెహెర్‌నగర్‌కు చెందిన షేక్ రియాజ్‌పాషాలను ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. విచారణ అనంతరం విచారణ అధికారి ఎస్‌ఐ మల్లేశం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారన్నారు. సీఎంఎస్ఎస్‌ఐ రవీందర్‌నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారన్నారు. ప్రాసిక్యూషన్ తరఫున చెలుమల సందీప్‌కుమార్ వాదించగా కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరస్థులైన గూడూరి కిరణ్‌కుమార్, షేక్ రియాజ్‌పాషాలకు ఏడాది శిక్షతో పాటు 100రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

శంకరపట్నం, జూన్ 6: అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగిన శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆడితం ఐలుకొమురు (24) రెండేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఆస్పత్రుల్లో చూపించిన వ్యాధి నయం కాలేదు. ఈ నెల 2న నొప్పి తీవ్రం కావడంతో వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఐలుకొమురును హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఐలుకొమురు తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఐలుకొమురు(ఫైల్)

ఇటుక బట్టి వద్ద ప్రమాదంలో చిన్నారి మృతి

మేడిపల్లి, జూన్ 6: మేడిపల్లి మండల కేంద్రంలోని వీఎస్ఆర్ ఇటుక బట్టి వద్ద జరిగిన ప్రమాదంలో నిఖిల్ పోద్ (18నెలలు) చిన్నారి మృతి చెందాడు. ఒరిస్సా రాష్ట్రంలోని పదాన్‌పల్లి గ్రామానికి చెందిన దశరథ్ పోద్ అతని భార్య సారతి పోద్ కలిసి మేడిపల్లిలోని ఇటుక బట్టిలో పనులు చేస్తున్నారు. నిఖిల్ అమ్మమ్మ బసంతి తనను పక్కన కూర్చోబెట్టుకుని పని చేస్తుండగా ట్రాక్టర్ వెనకనుంచి చిన్నారి తలకు తాకింది. గమనించిన యజమాని ప్రసాద్ చికిత్స కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించాడు. పరీక్షించిన వైద్యులు నిఖిల్ మృతి చెందాడని తెలిపారు. మృతుడి తల్లి సారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

ఎస్‌యూ ఎల్ఎల్‌బీ పరీక్షల షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్, జూన్6: శాతవాహన విశ్వ విద్యాలయం ఎల్ఎల్‌బీ నాలుగో, ఆరో సెమి స్టర్, ఎల్ఎల్ఎం 4వ సెమిస్టర్‌లకు సంబంధించిన తేదీలను యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్ డాక్టర్ శ్రీరంగప్రసాద్ విడుదల చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని ఆయన పేర్కొన్నారు.

కాల్వనర్సయ్యకు ఘన నివాళి



కాల్వనర్సయ్య యాదవ్ విగ్రహానికి పూల మాల వేస్తున్న సొసైటీ సభ్యులు

కరీంనగర్ రూరల్, జూన్6: కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో కాల్వనర్సయ్య యాదవ్ 60వజయంతి వేడుకలను లక్ష్మీనగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాల్వనర్సయ్య యాదవ్ యాదవ సంఘానికి , ఇతర బీసీ కుల సంఘాలకు చేసిన సేవలను కొనియాడారు. దాదాపు 120 సంఘాలకు అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. వారి ఆశయ సాధనకు యాదవ సంఘం జిల్లాలోని సభ్యులందరూ పాటు పడాలని కోరారు. ఈకార్యక్రమంలో యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నగర సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మంచాల రవీందర్, కాల్వ మల్లేశం, యాదవ్ జిల్లా యూత్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్ కాల్వ అశోక్, కాల్వ రాజు, పుట్టపాక రాజ్‌కుమార్, వేముల రవి, అమ్మిరిశెట్టి భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెస్ బోర్డుల పంపిణీ



చిన్నారులకు చెస్‌బోర్డును అందచేస్తున్న చకిలం స్వప్న

సుభాష్‌నగర్, జూన్ 6: మేముసైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు చెస్‌బోర్డులను పంపిణీ చేశారు. నిరుపేదల పిల్లలకు ఆట వస్తువులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీజ, రూప, అనురూప్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



బహుమతులు పొందిన విద్యార్థులు

కరీంనగర్ కల్చరల్, జూన్ 6: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్, ఇస్లాహిల్ బనాత్ మదరసా ప్రిన్సిపాల్ ముఫ్తి ఫియాస్ మొహియొద్దీన్ అన్నారు. నగరంలోని హుస్సేనిపురలో మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్, ఇస్లాహిల్ బనాత్ మదరసా భవనంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఇస్లామిక్ అరబ్బీ ఎడ్యుకేషనల్ సమ్మర్ క్యాంపు గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ముఫ్తి ఫియాస్ మొహియొద్దీన్ మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన మానవ జీవితాన్ని గడపాలని అన్నారు. దైవభీతి, ఆధ్యాత్మిక చింతనలతో అసమానతలు దూరమౌతాయని మానసిక శారీరకు రుగ్మతలకు స్వస్తి పలుకవచ్చని అన్నారు. వేసవి సెలవుల్లో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులకు సమయం వృథా కాకుండా ఇస్లామిక్ విద్య, ఖురాన్‌ను నేర్పించడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అహ్మద్ హిఫ్జి, హాఫీజ్ మజీద్, ముఫ్తి మునెబ్, యూసుఫ్ అలీ, కబీరొద్దీన్, మహమ్మద్ రఫీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం



విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న చైర్మన్ సాగర్‌రావు

తిమ్మాపూర్, జూన్ 6: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయమని జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(అటానమస్) కళాశాలలో డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఇటీవల వెలువడిన ఈసెట్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటినట్లు విద్యా సంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఈసెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గురువారం కళాశాలలో ఆయన నగదు బహుమతి అందజేసి అభినందించారు.

ఈసీఈ విభాగంలో 87వ ర్యాంకు సాధించిన జే సాయికిరణ్‌కు 50వేల రూపాయలు చెక్ అందజేశారు. సీఎస్ఈ విభాగంలో 12 5వ ర్యాంకు సాధించిన డి గోపికి 20వేలు, సీఎస్ఈ విభాగంలో 178వర్యాంకు సాధించిన నీసిదకు 20వేలు, ఈఈఈ విభాగంలో 185వ ర్యాంకు సాధించిన ఎస్ మౌర్యకు 20వేల రూపాయల చెక్కును ప్రోత్సహంగా సాగర్‌రావు అందజేశారు. అనంతరం జువ్వాడి సాగర్‌రావు మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందించడమే జ్యోతిష్మతి విద్యా సంస్థల ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెఎస్‌రావు, అకాడమిక్ అండ్ అడిట్ డీన్ వైశాలి, సజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

-జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు



పనులను పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

వీణవంక, జూన్ 6: మంలంలోని పాఠశాలల్లో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. మండలంలోని కిష్టంపేట, హిమ్మత్‌నగర్, రెడ్డిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల విద్యాధి కారి విడపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఎస్ శ్రీనివాస్, డి సంపత్‌కుమార్, శ్రీనివాస్, రాజగోపాల్, నాగిరెడ్డి, అసిస్టెంటు ఇంజనీర్ మీస రమేశ్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

-కరీంనగర్ రూరల్ ఎంపీడీవో సంజీవరావు -జిల్లా వ్యాప్తంగా బడి బాట కార్యక్రమం



చెర్లబూత్కూర్‌లో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఇల్లందకుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొలిమికుంటలో బడిబాట నిర్వహిస్తున్న విద్యార్థులు

కరీంనగర్ రూరల్, జూన్6: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంజీవరావు అన్నారు. ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దని ఆయన అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని జూబ్లీనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులను చేర్పించి నమోదు కార్యక్రమంపై సమీక్ష చేశారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్‌లు, మహిళ సంఘాలు అందరూ సభ్యులుగా ఉండాలన్నారు. అందరూ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఫకీర్‌పేట, ఎలబోతారం గ్రామాల్లోని విద్యార్థులను చేర్పించి జూబ్లీనగర్ బడిని కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం పాఠశాలలో కల్పించిన ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని గ్రామస్థులు విద్యార్థుల సంఖ్య పెంచి సౌకర్యలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె జలజారాణి, ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎస్.రామస్వామి, ఉపాధ్యాయ బృందం, గ్రామ కార్యదర్శి కిరణ్‌రావు, మాజీ సర్పంచ్ రుద్రభారతీ రాములు, ఎపీపీసీ చైర్మన్ మల్లీశ్వరి, పాల్గొన్నారు.

●మండలంలోని చెర్లబూత్కూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరుతూ గ్రామంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కూల్‌లో సదుపాయాల గురించి చెప్పుతూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ ఎంపీటీసీ బుర్ర తిరుపతిగౌడ్, మాజి సర్పంచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

●**హుజూరాబాద్:** హుజూరాబాద్ పట్టణంలోని హైస్కూల్‌లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పట్టణంలో ర్యాలీ తీశారు. పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

●**ఇల్లందకుంట:** మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థు లు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం సాంబ య్య, ఉపాధ్యాయులు జయప్రకాష్, వేణు, సత్యం, సమ్మిరెడ్డి, మల్లయ్య, అన్న పూర్ణ, శ్రీదేవి, నాగరాజు, మారుతి, శంకర్, రాజు, గోపి, సంపత్, వీరస్వామి పాల్గొన్నారు.

●**చొప్పదండి:** మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్ర మాన్ని గురు వారం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

●**గంగాధర:** మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్ర మం నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వం పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రు లను కోరారు.

●**మానకొండూర్:** బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి మధుసుదనాచారి సూచించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

●**చిగురుమామిడి:** మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోల రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాబ్ మేళా

గణేశ్‌నగర్, జూన్ 5: జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 11న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సెస్సీ, ఇంటర్, ఐటీఐ చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు ఉదయం 11 గంటలకు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 7207659969, 9908230384 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.

సమ సమాజం కోసం కృషి చేయాలి

కరీంనగర్ కల్చరల్, జూన్ 6: గ్రామీణ ప్రాంత ఇమామ్‌లు సమ సమాజం కోసం కృషి చేయాలని మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియొద్దీన్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని హుస్సేనిపురలో మదర్సా ఇస్లాహిల్ బనాత్‌లో గ్రామీణ ప్రాంత ఇమామ్‌లతో జరిగిన నెలవారీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరితో కరుణ, ప్రేమ, సోదరభావంతో మెలగాలని, మానవాళికి సేవ చేయాలని పేర్కొన్నారు. ఇమామ్‌ల బాగోగులు చేసుకునే బాధ్యత మజీద్ కమిటీలపై ఉందని అన్నారు. మజీద్ కమిటీ పాలకవర్గం మత గురువులకు సకాలంలో జీతాలు ఇచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అహ్మద్ హిఫ్జి, మౌల్వీ మహమ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు

కరీంనగర్ టౌన్, జూన్ 6: ఎంపీగా బండి సంజయ్‌కుమార్ రెండోసారి భారీ మెజార్టీతో గెలుపొందడాన్ని పురస్కరించుకొని లండన్‌లో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. లండన్‌లోని తెలంగాణ ఓవర్సీస్ బీజేపీ ఆధ్వర్యంలో సంజయ్ కుమార్ గెలుపు పట్ల కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓవర్సీస్ జనరల్ సెక్రెటరీ మంగళగిరి సురేశ్, నాయకులు షణ్ముఖ్, కాటిపల్లి సచిందర్‌రెడ్డి, ముత్యాల ప్రణయ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, దినేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జూన్ 6: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ మధ్య కొనసాగుతున్న ట్రిపుల్ విన్ పార్టనర్ షిప్‌లో భాగంగా జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీలో రిక్రూట్‌అయ్యే నర్సుల కోసం జూన్10 లోగా జర్మన్ భాషా శిక్షణలో ప్రత్యేక స్క్రీనింగ్, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. జీఎన్ఎమ్, బీఎస్సీ కోర్సు చేసి 21 నుంచి 38ఏళ్ల మధ్య వయస్సు కలిగి తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాలల నుంచి నర్సింగ్, ఐసీయూ, జెరియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ సైకియాట్రి, కార్డియాలజీ, నియో నాటల్, సర్జికల్ వార్డు మొదలగు వాటిలో కనీసం 3 సంవత్సరాల ప్రొఫెషనల్, క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారితో పాటు జర్మన్ భాష నైపుణ్యం కలిగిన వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8919047600, 9908830438, 7032379066, 8499990304నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు కోరారు.

ఎస్‌యూ వైస్ చాన్స్‌లర్‌గా బీసీని నియమించాలి



మాట్లాడుతున్న బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్

గణేశ్‌నగర్, జూన్6: శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2008లో కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన శాతవాహన యూనివర్సిటీకి వీసీగా ఇప్పటి వరకు బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన వారిని నియమించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవ చూపి శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌ను బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలన్నారు. శాతవాహన యూనివర్సిటీకి పూర్వ వైభవం తేవాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, బీసీ యువజన సంఘం నగర ఉపాధ్యక్షులు రావుల రాజు, దాసరి అశోక్, అక్షిత్ పలువురు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి ఎమోషనల్ బ్లాక్‌మెయిలర్

- పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి

హుజూరాబాద్, జూన్ 6: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కుటుంబ సభ్యులతో ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసే ఎమ్మెల్యేగా కౌశిక్‌రెడ్డి గెలిచారని పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వగ్రామమైన వీణవంకలో బీఆర్ఎస్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయని చెప్పారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ స్వగ్రామంలో తక్కువగా వచ్చాయని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సిగ్గు చేటన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డికి 80వేల ఓట్లు వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో 47వేల ఓట్లు మాత్రమే వచ్చాయని చెప్పారు. మిగితా ఓట్లన్నీ బీజేపీకే పడ్డాయన్నారు. హుజూరాబాద్, వీణవంకలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లను తీసుకొచ్చినా బీఆర్ఎస్ మూడో స్థానంలోకి ఎందుకు వెళ్లిందో కౌశిక్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో కౌశిక్‌రెడ్డికి బాధితులు ఉన్నారే తప్ప ప్రణవ్‌కు బాధితులు లేరన్నారు. ప్రణవ్ ప్రజల కోసం పనిచేసే వ్యక్తే తప్ప బ్లాక్‌మెయిల్ చేయడం రాదన్నారు. పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయి ఉండి వీణవంక సర్పంచ్ లాగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీకి నరేంద్రమోదీని చూసే ఓట్లు వేశారే తప్ప బండి సంజయ్‌ని చూసి కాదని తెలిపారు. సమావేశంలో సొల్లు బాబు, కొల్లూరి కిరణ్, పుష్పలత, సుశీల, ఎర్ర రమేష్, మహేశ్వరి, అఫ్సర్, రామారావు, రమేశ్, శ్రీనివాస్, వినోద్, నర్సింగం, అనిల్, సతీష్‌రెడ్డి, దీక్షిత్, లింగారావు తదతరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ
గుర్తు తెలియని వ్యక్తి మృతి

జమ్మికుంట, జూన్ 6: జమ్మికుంట రైల్వే స్టేషన్లో అపస్మారక స్థితిలో ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి (55)ని వరంగల్ ఎంజీఎమ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మంగళవారం రైల్వే స్టేషన్ ఫస్ట్ ప్లాట్ ఫారమ్‌పై సదరు వ్యక్తి గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. రైల్వే సిబ్బంది 108లో వరంగల్ ఎంజీఎమ్‌కు తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు బెల్లంపల్లి రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎ లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎమ్ మార్చురీలో భద్రపరిచారు.

కార్మికులు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

హుజూరాబాద్, జూన్ 6: హుజూరాబాద్ డివిజన్‌లోని కార్మికులు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని లేబర్ ఆఫీసర్ చందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుడు కార్డు పొంది ఉండి ప్రమాదం జరిగితే ప్రభు త్వం నుంచి నేరుగా నిధులు వస్తాయని పేర్కొన్నారు. కార్మికులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పుస్తకాలు విక్రయిస్తున్నారని తహసీల్దార్‌కు ఫిర్యాదు

జమ్మికుంట, జూన్ 6: జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు విక్రయిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు ఎండీ ఇమ్రాన్ గురువారం తహసీల్దార్ విజయకు ఫిర్యాదు చేశారు. పుస్తకాలు, యూనిఫామ్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రైవేట్ విద్యా సంస్థల యాజమానులు సొమ్ము చేసుకుంటున్నాయని చెప్పారు. మరి కొంత మంది కమీషన్లు తీసుకుంటూ బుక్‌స్టాల్స్ ద్వారా విక్రయిస్తున్నారని తెలిపారు. విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

వానాకాలం పనులకు శ్రీకారం

- మండలంలో 22వేల ఎకరాల్లో పంటల సాగు
- 15వేల ఎకరాల్లో వరి వేసేందుకు సన్నద్ధం

చొప్పదండి, జూన్ 6: వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు వానాకాలం పనులకు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే అక్కడక్కడ పత్తి సాగుకు దుక్కులు దున్నగా, వరి సాగుకు జీలుగా అలికి సిద్ధంగా ఉన్నారు. చొప్పదండి మండలంలో ఈయేడు వరి సాగు అత్యధికంగా సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మండలంలో 16గ్రామాల్లో మొత్తం 22వేల ఎకరాల సాగు భూమి ఉంది. వానాకాలంలో 15వేల ఎకరాలలో వరి సాగు, ఐదు వేల ఎకరాల్లో పత్తి, వేయ్యి ఎకరాల్లో మొక్కజొన్న, మరో వెయ్యి ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేసే అవకాశం ఉందని అధికారులు అంచనావేస్తున్నారు. మండలంలోని రుక్మాపూర్, కొలిమికుంట, చాకుంట, వెదురుగట్టు, చొప్పదండి, భూపాలపట్నం, ఆర్నకొండ గ్రామాలకు కాకతీయ కాలువ ద్వారా సాగు నీరు అందుతోంది. గుమ్లాపూర్, కాట్నపల్లి, చిట్యాలపల్లి, మంగళపల్లి, రెవెల్లి, రాగంపేట, రెవెల్లి గ్రామాలు నాన్ కమాండ్ ఏరియాలో ఉండడంతో ఆరుతడి పంటలే అధికంగా సాగు చేస్తారు.



విత్తనాలు పెట్టేందుకు దుక్కి చేసిన పొలం

పిడుగుపాటుకు రెండు పశువులు మృతి

హుజూరాబాద్‌రూరల్, జూన్ 6: మండలంలోని సిర్సపల్లి గ్రామంలో గురువారం పిడుగుపాటుకు రెండు పాడి పశువులు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన సేనారెడ్డి, మాణిక్యంలకు చెందిన రెండు పాడి పశువులు పిడుగు పాటు మూలంగా మృతి చెందాయని తెలిపారు.

రెడ్డిపల్లిలో గేదె మృతి

వీణవంక, జూన్ 6: రెడ్డిపల్లి గ్రామనికి చెందిన కట్ట ఈశ్వరమ్మకు చెందిన గేదె పిడుగుపాటుకు గురువారం మృతి చెందింది. ఇంటి బయట కట్టి ఉంచిన గేదెపై పిడుగు పడడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

ఘనంగా ఆరెపల్లి జన్మదిన వేడుకలు

మానకొండూర్, జూన్ 6: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గోపు రవీందర్‌రెడ్డి, మడుపు శ్యాంసుందర్, బొల్లం రామస్వామి, కోండ్ర శంకర్, అపరాజు శ్రీనివాసరావు, రొడ్డ అంజనేయులు, వంగ రాయమల్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గన్నేరువరం, జూన్ 6: ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన మండల కేంద్రం లోని బేడ బుడగజంగాల కాలనీకి చెందిన పత్తి మమత కుటుంబాన్ని, అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన పెంకర్ల లచ్చవ్వ కుటుంబాన్ని గురువారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి పరామర్శించారు. ఒక్కో కటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, నాయకులు బొడ్డు సునీల్, బూర వెంకటేశ్వర్, ప్రదీప్, రాజయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇల్లందకుంట, జూన్ 6: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన రుద్రవరపు అంజయ్య కొంతకా లంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందా డు. అంజయ్య కుటుంబ నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు మాజీ ఉపసర్పంచ్ గుత్తికొండ రవికుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంగిలే రామారావు, మేకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి చేయూత

వీణవంక, జూన్ 6: ఎంబీబీఎస్ రెండో సంవత్సర చదువుతున్న తడిగొప్పుల ఆశ్రిత కు యూఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి చదువు నిమిత్తం 25,000 రూపాయలు గురువారం తన అనుచరుల ద్వార అందజేశారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాం పూర్ మండలం మీర్జంపేట గ్రామనికి చెందిన ఆశ్రితకు నీట్‌లో ర్యాంకు సాధించిన మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చేరింది. ఆమెది పేద కుటుం బం కావడంతో యూఫ్ టీవీ అధినేత ఉదయ్‌నందన్‌రెడ్డి సంప్రదించారు. దీంతో ఆయన ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీనివాస్, సమిండ్ల ప్రకాశ్, దాసారపు లోకేష్, కుమారస్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రణవ్‌బాబుపై ఆరోపణలు సహించబోం'

జమ్మికుంట రూరల్, జూన్ 6: హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబుపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు కావాలని వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

భగత్‌నగర్, జూన్ 6: ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాతీర్పు బీజేపీకి చెంపపెట్టు అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే 400 సీట్లు సాధిస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లను సవరిస్తామని కలలు కన్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అయోధ్య రాముడి పేరుతో గెలవాలనుకున్న బీజేపీకి ఉత్తర ప్రదేశ్‌లోనే అధిక ఎంపీ సీట్లు రాలేదన్నారు. దేశవ్యాప్తంగా వామపక్షాల బలం పుంజుకుందన్నారు.

ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్
జాతీయ ఉద్యమ కమిటీ ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ టౌన్, జూన్6: ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ జాతీయ ఉద్యమ కమిటీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక సప్తగిరికాలనీలో నిర్వహించారు. గురువారం సెంట్రల్ నాయకుడు అశోక్‌రావత్ సూచన మేరకు ఆర్టీసీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంగ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేశ్‌కుమార్, సెక్రెటరీ తిరుమల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏఎం రెడ్డి, పి.సూర్యారావు, గడప సత్యనారాయణ, జనార్దన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.